క్లుప్తంగా

పోడూరు ఎస్సైగా రామ్‌కుమార్

పోడూరు: పోడూరు ఎస్సై డి.రామ్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన భీమవరం దిశ స్టేషన్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వై.నాగలక్ష్మిని వీఆర్‌లో పెట్టారు.

ఆచంట ఎస్సైగా రాజ్‌కుమార్

పెనుగొండ: ఆచంట ఎస్సైగా ఎం.రాజ్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన భీమవరం సీసీఎస్ నుంచి బదిలీపై వచ్చారు.

పాలకొల్లు రూరల్ ఎస్సైగా సరిదే శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: పాలకొల్లు రూరల్ ఎస్సైగా సరిదే శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా పని చేసిన కె శ్రీనివాస్ తణుకు బదిలీ అయ్యారు. భీమవరం స్పెషల్ బ్రాంచ్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా పాలకొల్లు రూరల్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు.

చించినాడలో అగ్నిప్రమాదం

యలమంచిలి: మండలంలోని చించినాడ గ్రామంలోని పెదపేటలో బుధవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో కలిగితి రత్నకుమారికి చెందిన తాటాకిల్లు దగ్ధమైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. ఈ ఇంట్లో కావడి జోషిబాబు, మంగమ్మ దంపతులు తమ ఇద్దరి బిడ్డలతో కలసి నివసిస్తున్నారు. జోషిబాబు పాత సామానులకు ముగ్గు అమ్ముతూ జీవిస్తున్నాడు. వారి కుటుంబం ఊరికి వెళ్లడంతో ప్రమాద సమయంలో ఇంటిలో ఎవరూ లేదు. దీంతో ఈ అగ్ని ప్రమాదంలో రూ.10 వేలు నగదు, ఇంట్లో ఉన్న టీవీ, మంచంతోపాటు గృహోపకరణాలన్నీ అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాద సమాచారం అందిన వెంటనే పాలకొల్లు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు మూడు లక్షలు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని అగ్నిమాపక, రెవెన్యూ సిబ్బంది అంచనా వేశారు.

దేవాలయానికి భూ విరాళం

పెనుగొండ: ఆచంట మండలం పెనుమంచిలిలోని బ్రాహ్మణ వీధిలోని శ్రీ సీతారామచంద్రమూర్తి దేవాలయానికి గ్రామానికి చెందిన భూసారపు సత్యనారాయణ, సుబ్బలక్ష్మీ దంపతులు సుమారు రూ.4 లక్షల విలువైన రెండు సెంట్లు భూమిని విరాళంగా అందించారు. దాతలను దేవస్థానం చైర్మన్ దేవిరెడ్డి లక్ష్మీ కల్యాణి, ట్రస్టీలు భీమనాధం అనంతలక్ష్మీ, ఆలపాటి ధనలక్ష్మీ, నక్కా వెంకటేశ్వరావు, కొత్తలంక శ్రీనివాస్, తదితరులు అభినందించారు.

టీబీ రోగులు పౌష్టికాహారం తీసుకోవాలి

నరసాపురం: టీబీ రోగులు క్రమంతప్పకుండా పౌష్టికాహారం తీసుకుంటూ ఉండాలని నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు సూచించారు. గురువారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రధానమంత్రి టీబీ ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా టీబీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ త్రిమూర్తులు, ఐసీడీఎస్ కౌన్సిలర్ జేసు ప్రసాద్, డైరెక్టర్ చిట్టూరి కృష్ణ పాల్గొన్నారు.

ప్రైవేటు స్కూల్స్ జోన్ అధ్యక్షుడిగా కృష్ణవర్మ

పాలకొల్లు సెంట్రల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రైవేటు స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అప్సా) పాలకొల్లు జోన్ అధ్యక్షుడిగా కేవీ కృష్ణవర్మ ఎంపికయ్యారు. గురువారం స్థానిక సన్‌షైన్ స్కూల్ ప్రాంగణంలో ప్రైవేటు పాఠశాలలో పాలకొల్లు జోన్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధ్యక్షుడిగా కేవీ కృష్ణవర్మ, సెక్రటరీగా గొర్ల శ్రీనివాస్, ట్రెజరర్‌గా మద్దాల వాసు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ పదవిలో సంవత్సరం పాటు కొనసాగనున్నట్లు నూతన కమిటీ సభ్యులు తెలిపారు.

గ్రామాల్లో అందుబాటులో వైద్యసేవలు



మొగల్తూరులో 104 వాహనాన్ని ప్రారంభించి బీపీ పరీక్షలు చేయించుకుంటున్న చీఫ్ విప్ ప్రసాదరాజు



ఆలమూరులో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో 104 వాహనాన్ని ప్రారంభిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



వరిధనంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమంలో 104 వాహనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

చీఫ్‌విప్ ప్రసాదరాజు

మొగల్తూరు: గ్రామాల్లో పూర్తిస్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ అందుబాటులో ఉంటారని, ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. గురువారం స్థానిక 3వ సచివాలయ పరిధిలోని వైఎస్సార్ ఆరోగ్య కేంద్రలో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన 104 వాహనాన్ని ప్రారంభించి బీపీ పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ఆరోగ్య కేంద్రంలో 14 రకాల పరీక్షలు నిర్వహించడమే కాక 105 రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. వైద్యం కోసం డాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా డాక్టర్లే మీవద్దకు వచ్చే కార్యక్రమాన్ని అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పడవల మేరీ, వైస్ ఎంపీపీ కైలా సుబ్బారావు, జెడ్పీటీసీ సభ్యుడు తిరుమాని బాపూజి, డాక్టర్ దినేష్, ఎంపీడీఓ ఆర్‌సీ ఆనంద్ కుమార్, ఉపసర్పంచ్ బోణం నర్సింహరావు, ఎంపీటీసీ సభ్యురాలు మోకా మహలక్ష్మీ, వార్డు సభ్యులు పొన్నపల్లి శ్రీలక్ష్మి, పెంకే చంటి, నాయకులు మోటుపల్లి రాంభాస్కరరావు, గుబ్బల నారాయణ మూర్తి పాల్గొన్నారు.

ఆలమూరులో..

పెనుమంట్ర: రాష్ట్రంలో ప్రతీ ఇంటికి వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజుఅన్నారు. గురువారం ఆలమూరులో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని, 104 వాహనాన్ని పెనుమంట్ర మండలంలోని మహిళా ప్రజా ప్రతినిధులతోకలిసి ప్రారంభించారు. పేదలు ఆరోగ్య సమస్యలతో ఆస్పత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ డాక్టరనే వారి చెంతకే పంపి వైద్య పరీక్షలు చేయించాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ వెలగల వెంకట రమణ, ఎంపీపీ కేవీ నారాయణ రెడ్డి(వాసు), జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణీ, సర్పంచ్ మేడపరెడ్డి వెంకట రమణ, ఎంపీటీసీ సభ్యులుపలివెల ఆశాలత, కర్రి అనురాధ, పెనుగొండ లక్ష్మీ పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ రోగులకు వరం

పాలకొల్లు అర్బన్: గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని జిల్లా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ అన్నారు. పాలకొల్లు మండలం వరిధనం సచివాలయం వద్ద గురువారం ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, చింతలపూడి వైసీపీ పరిశీలకుడు గుణ్ణం నాగబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, మాజీ సర్పంచ్ చిర్ల ధర్మ, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వర్ధనపు మోహనరావు పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద రోగుల కోసం అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ పిలుపునిచ్చారు. కొమ్ముచిక్కాల గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ సేవలను గురువారం ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.

తూర్పుతాళ్లులో..

నరసాపురం రూరల్: ప్రజలందరికీ మంచి ఆధునిక వైద్యం ఉచితంగా వారి నివాసిత ప్రాంతాల వద్దనే అందించే కార్యక్రమమే ఫ్యామిలీ డాక్టర్ అని జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోనీలు అన్నారు. మండలంలోని తూర్పుతాళ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జరిగిన ఫ్యామిలీ డాక్టర్ ప్రారంభ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వైద్యులు ఎ.చిరంజీవి, రంజిత్‌కుమార్ రోగులకు వైద్యసేవలందించారు. బళ్ల హనుమంతరావు, కరిసెట్టి రంగారావు, మల్లుల సత్యనారాయణ పాల్గొన్నారు.

సీఎం జగన్‌పైనే అన్ని వర్గాల నమ్మకం



యాళ్లవానిగరువులో కిట్లను అందిస్తున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్

పెనుగొండ: రాష్ట్రంలో పారదర్శక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపైనే అన్నివర్గాలు నమ్మకంతో ఉన్నాయని పెనుగొండ సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు దండు పద్మావతి అన్నారు. గురువారం ఇలపర్రులో మా నమ్మకం నువ్వే జగన్ కిట్లును సచివాలయ కన్వీనర్లుకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు వేండ్ర వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, సచివాలయ మండల కన్వీనరు సాక సుబ్రహ్మణ్యం, వేగిరాజు శ్రీనివాస్ రాజు, స్థానిక కన్వీనర్లు పీతల మండులు, కేతా వరలక్ష్మీ పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లను సమన్వయం చేసుకుని ఈ నెల 13 నుంచి 20 వరకూ నిర్వహించే జగనన్నే మా భవిష్యత్- మా నమ్మకం నీవే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ అన్నారు. గురువారం యాళ్లవానిగరువు సచివాలయం వద్ద వలంటీర్లకు ఆనందప్రకాష్ చేతుల మీదుగా మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ షేక్ అమర్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి ముచ్చర్ల నాగేశ్వరరావు (చిన్నా), సచివాలయ కార్యదర్శి పవన్, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్కా ఇర్మియారాజు, పార్టీ నాయకులు నల్లి నాగరాజు, మరపట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



మర్రితిప్పలో ఆసరా లబ్ధిదారుల సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



మార్టేరులో వైఎస్సార్ ఆసరా చెక్కును అందిస్తున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

నరసాపురం రూరల్: పేదరికమనే రాక్షసిని జయించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు పేర్కొన్నారు. మండలంలోని మర్రితిప్ప గ్రామంలో రాజుల్లంక, ధర్బరేవు, మర్రితిప్ప, సారవ గ్రామాలకు సంబంధించి గురువారం మూడవ విడత వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ ప్రసాదరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, గ్రామ సర్పంచ్ చిమ్మిలి నాగమల్లేశ్వరరావు, ఆత్మ చైర్మన్ కడలి రాంబాబు, కంకటాల పెద్దిరాజు, దొంగ మురళీకృష్ణ, ఏపీఎం పద్మ పాల్గొన్నారు.

ప్రజల చెంతకే పాలన

పెనుమంట్ర: దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగాన్ని తీసుకెళ్లి పాలిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం పెనుమంట్ర మండలం మార్టేరు, ఆలమూరు, పెనుమంట్రల్లో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలతో పాటు, సమస్యల పరిష్కారానికి గడపగడపకూ వెళ్లి తమ ప్రభుత్వం ప్రజల చెంతనే పాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ వెలగల వెంకట రమణ, ఎంపీపీ కేవీ నారాయణ రెడ్డి(వాసు), జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణీ, గ్రామ సర్పంచ్‌లు మట్టా కుమారి, మామిడిశెట్టి ధనలక్ష్మీ, కొవ్వూరి మధువాణి,తమనంపూడి ముని వెంకటరెడ్డి, మేడపరెడ్డి వెంకటరమణ, బుర్రా రవి కుమార్, ముచ్చర్ల పాటి పద్మావతి, బయ్యే సుగణమ్మ, తాడిపర్తి ప్రియాంక, ముదునూరి నాగరాజు, ఎంపీటీసీలు గుడిమెట్ల లక్ష్మణ రెడ్డి, కర్రి అనురాధ, పెనుగొండ లక్ష్మీ, కర్రి లక్ష్మీ, గెద్దం ఈశ్వరుడు, పలివెల ఆశాలత పాల్గొన్నారు.

క్షీరారామలింగేశ్వరునికి శ్రీపుష్పోత్సవం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివార్ల కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామివార్లకు శ్రీ పుష్పోత్సవం నిర్వహించారు. ఉదయం త్రిశూలస్నానము, చక్రస్నానం, కంకణ విమోచన అవభృద స్నానం, రాత్రి శ్రీ పుష్పోత్సవం ఏర్పాటు చేశారు. అనంతరం ముత్తయిదువులకు జాకెట్లు, గాజులు పంపిణీ చేశారు. ఆలయ అభిషేక పండిట్ భమిడపాటి వెంకన్న, సూరిబాబుల బ్రహ్మత్వంలో ఆలయ కార్యనిర్వహణాధికారి యాళ్ల సూర్యనారాయణ దంపతులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉత్సవాల నేపథ్యంలో 16న అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ ట్రస్టీబోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు తెలిపారు.

సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రాధాన్యం



కనకాయిలంకలో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

యలమంచిలి: సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం మనదని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి, జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ అన్నారు. కనకాయలంలో పలు అభివృద్ధి పనులను గురువారం ఆయన ప్రారంభించారు. ఉపాధిహామీ నిధులు రూ.15 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.3 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనం, గడప గడపకూ మన ప్రభుత్వం నిధులు రూ.12 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఆయన ప్రారంభించారు. గ్రామానికి చెందిన సాయిలక్ష్మి రైతుమిత్ర గూపుకు మంజూరైన పవర్ టిల్లర్‌ను గూపు సభ్యులకు అందజేశారు. ఆయన వెంట ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, వైస్ ఎంపీపీ గొల్లపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ మద్దా శ్రీనివాసరావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వలవల ప్రసాద్ నాయకులు పులి సుబ్రహ్మణ్యం, వలవల నరసింహమూర్తి, యన్నాబత్తుల సుధీర్‌బాబు ఉన్నారు. అలాగే చించినాడ గ్రామంలోని పెదపేటలో బుధవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో బాధితులను జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ పరామర్శించిన ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట ఎంపీపీ రావూరి వెంకటరమణ, సర్పంచ్ దంగేటి రాజమణి, ఎంపీటీసీ నల్లి సంధ్యారాణి, ఉప సర్పంచ్ బి చిన్న వైఎస్సార్ సీపీ నాయకులు ఇనుకొండ రవికుమార్, రావూరి వెంకట కోటి మురళీకృష్ణ ఉన్నారు.

క్రీడా స్ఫూర్తి కలిగి ఉండాలి



పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందిస్తున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. వీర సీతారామరాజు చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో గత నెల నుంచి జరుగుతున్న జిల్లాస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ గురువారం ముగిసింది. వేములదీవి, బియ్యపుతిప్ప హార్బర్ నిర్మాణ ప్రాంతంలో ఈ పోటీలు జరిగాయి. బియ్యపుతిప్ప ప్రీమియర్‌లీగ్ (బీపీఎల్)గా ఈ పోటీలను నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ బర్రె కృష్ణమోహన్, ఇతర నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం మెదటి బహుమతికి ఎంపికైన నరసాపురం టీంకు రూ.30 వేలు, షీల్డ్, రెండవ బహుమతి గెలుచుకున్న ఇండియన్ ఆర్మీ టీంకు రూ.20వేలు నగదు, షీల్డ్, మ్యాన్‌ఆఫ్‌ది సిరీస్, ఉత్తమ బ్యాట్స్‌మెన్, బౌలర్, ఫీల్డర్ బహుమతులను విజేతలకు అందించారు. కార్యక్రమంలో అంద్రాజు చల్లారావు, సర్పంచ్ సంగాని మోహనరావు, జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముదునూరిని కలిసిన ట్రాఫిక్ ఎస్సై

నరసాపురం: నరసాపురం ట్రాఫిక్ ఎస్సైగా కొత్తగా బాధ్యతలు తీసుకున్న అప్పలరాజు గురువారం ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజును ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రసాదరాజు మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

పరీక్షా కేంద్రాల పరిశీలన

పెనుగొండ: సిద్ధాంతంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తహసీల్దారు గురుమూర్తి రెడ్డి గురువారం పరిశీలించారు. 144 సెక్షను అమలు తీరు, విద్యార్థులకు కావాల్సిన తాగునీరు, వైద్య సదుపాయాల ఏర్పాటుపై స్థానిక అధికారులతో చర్చించారు.